
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 14 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మత్స్యపరిశ్రమను ఆదరించాలి : మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు : మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిదేవి గార్డెన్స్ లో జరుగుతున్న 3వ సీఫుడ్ ఫెస్టివల్ ను నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగినదీ, ఎక్కువమంది రైతులు ఆధార పడినటువంటిదీ మత్స్య పరిశ్రమ అనిపేర్కొన్నారు. ఈ రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. మత్స్య పరిశ్రమ ఇంకా అభివద్ధి చెందాల్సిన అవసరం ఉందని, ఇటువంటి సందర్భంలో ఈ సి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సీఫుడ్ ఫెస్టివల్ లో అనేక రకాల చేపలు, పీతలు, రొయ్యలు ప్రదర్శించడం జరుగుతోందని మేయర్ తెలిపారు.మేయర్ వెంట మత్స్య శాఖ అధికారులు, సిరాజ్, రాకేష్, అరుణ్, ఆబీద్, కరీముల్లా ఉన్నారు.



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మేయర్


ఇరిగేషన్ కాలువ.. పూడ్చేసుకోండి..!

అధికారుల నిర్లక్ష్యం.. భవిష్యత్‌కు ప్రమాదం - 2015 నుంచి గుణపాఠం నేర్చుకోరా..!

ఇరిగేషన్ కాలువులు.. పంట కాలువులు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు , రాజకీయ పలుకుబడి ఉన్న నేతలు, అడ్డదిడ్డంగా ఇరిగేషన్ కాలువును పూడ్చేస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కొందరు పూడ్చేసుకోండి.. అంటూ భరోసా ఇస్తుండంతో రెచ్చిపోతున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరంలో పంట కాలువులు కాలగర్భంలో కలిసిపోయాయి. 2015లో నెల్లూరు నగరంలో వచ్చిన భారీ వరదల సమయంలో గుణపాఠం నేర్చుకున్నారు. కాలువ గట్లపై ఉంటే నిరుపేదలపై ప్రతాపం చూపే అధికారులు, కాలువులు పూడ్చుకొని భారీ భవనాలు నిర్మించి వారి జోలికి వెళ్లడం లేదు. ఈ పరిస్థితి, ఇలాగే కొనసాగితే నెల్లూరు నగర భవిష్యత్ ఆందోళన కరంగా మారుతుంది.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. నెల్లూరు నగరం చుట్టపక్కల ప్రాంతాల్లో రియల్టీర్లు పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్ నిర్మాణాలు చేస్తున్నారు. భూములు అమ్ముతున్నారు. నెల్లూరు నగరం నుంచి 50 యేళ్ల కిందట పెద్ద పెద్ద పంట కాలువులు వెళ్లేవి. నర్తకి సెంటర్‌తోపాటు, మన్సూర్‌నగర్‌తోపాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో ఉండేవి.. కాలక్రమంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం, అధికారపార్టీల నేతల పోత్సహంతో కాలువులు పూడ్చేసి పక్కా భవనాలు నిర్మించారు. వస్త్ర దుకాణాలు, హోటర్ల, భారీ భవంతులు నిర్మాణాలు చేశారు. పంట కాలువ స్థానంలో మురుగునీరు వెళ్లేలా మున్సిపల్ అధికారులు చేశారు. వర్షపునీరు, వాడుక నీరు ఈ కాలువ ద్వారా బయటకు వెళ్తాయి. 10 నుంచి 15 అడుగులుంటే కాలువులు కేవలం 5 అడుగులకు కుదించారు. ఎక్కడ కాలువు ఉందో నేటి తరానికి తెలియదు. చిన్నపాటి వర్షం వచ్చినా నెల్లూరు నగరంలోని ప్రధాన వీధులు నీటితో నిండి పోతున్నాయి. ఒక్క గంట వర్షం కురిసినా గాంధీబొమ్మ, కలెక్టరేట్, ట్రంకురోడ్డు, మద్రాసు బస్టాండ్, కెవిఆర్



ఇస్కాన్‌సిటీ ప్రాంతంలో ఇరిగేషన్ కాలువు అక్రమించి ప్లాట్ చేస్తున్న దృశ్యం

ఒక్కటేమిటి నెల్లూరు నగరంలో పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం కాలువు పూడ్చివేయమేని ఇప్పటికీ అధికారులు గుర్తించారు.

ఇరిగేషన్ కాలువా..పూడ్చేసుకోండి...!

'సార్ మా ప్లాట్ పక్కనే కాలువు వెళ్తోంది.. మా రియల్ ఏస్టేట్ పక్కనే పంట కాలువ ఉంది. ఏం చేయమంటూరు." మనదేనా..అయితే ఐదు అడుగులు వదిలి పూడ్చేసుకొండి అంటూ ఇరిగేషన్ అధికారులు, అదికారపార్టీ నేతలు సలహాలి స్తున్నారు.. పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయి. ధన లక్ష్మీపురంలో 6.30 ఎకరాలు ఇరిగేషన్ భూమిని అక్రమిం చుకున్నారు. కాలువు పూడ్చేసి నిర్మాణాలు చేసినా పట్టిం చుకునే నాథుడే లేరు. ఇరిగేషన్ అధికారులు కళ్ళుమూసు కుంటున్నారు. రెవెన్యూ అధికారులు పట్టించు కోవడం లేదు. ఇదే కాదు నగరం నుంచి వెళ్తున్న కాలువుల పరిస్థితి ఇలా ఉంది. ఇస్కాన్ సిటీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పంట కాలువును పూడ్చివేసి నిర్మాణాలు



ధనలక్ష్మీపురంలో ఇరిగేషన్ కాలువ పూడ్చేసి నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

జరుపుతున్నారు. ఇందుకు కొందరు ఇరిగేషన్ అధికారులు పోత్సహి స్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనేక అపార్ట్‌మెంట్స్ కాలువు పూడ్చి నిర్మాణాలు చేశారు. స్థానికులు అడ్డుకున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వర్షా కాలం, వరదులు వస్తే ప్రమాదమని స్థానికులు చెబుతున్నారు.

2015 గుణపాఠం నేర్చుకోలేదా...!

2015 పరిస్థితి చూస్తే నెల్లూరు నగరం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. భారీ వర్షాలు, వరదలు రావడంతో నెల్లూరు నగరం సగం మునిగిపోయింది.అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడు రోజులు నెల్లూరు నగరంలో మకాం వేశారు. 30 ఐఎఎస్ అధికారులు, వందల మంది తహశీల్దారులు, 2 వేల మంది సర్వేయర్లును రాష్ట్ర నలుమూలల నుండి తీసుకొచ్చారు. సర్వే చేసిన అధికారులు ఇరిగేషన్, పంటకాలువు పూడ్చి వేయడం వల్ల వరద నీరు వెళ్లలేక, నగరం మీద పడ్డాయని తేల్చారు. ఆక్రమణలు తొలగించాలని నివేదిక ఇచ్చారు. సొంత ఇల్లులేక నిరుపేదలు కావుల మీద చిన్నచిన్న గుడిసెలు వేసుకుంటే ప్రతాపం చూపారు. రియల్ ఏస్టేట్ వ్యాపారులు, బడా బాబుల జోలికి వెళ్లలేదు. పెద్ద పెద్ద భవనాల యజమానులు అప్పటి అధికారపార్టీ నేతలతో కుమ్మకై య్యారని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఎవరికి దొరికింది వారు పూడ్చేసుకుం టున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధి కారుల పోత్సహంతో సాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది నగర భవిష్యత్‌కు ప్రమాదమని ప్రజలు చెబుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుంటే పరిస్థితి చక్కబడుతుంది.

108 జిఒను ఉపసంహరించుకోవాలి

ప్రజారోగ్య వేదిక డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం జులై 19న విడుదల చేసిన 108 జిఒను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రభుత్వ ఆధీనంలో కొనసాగించాలని ప్రజా రోగ్యవేదిక డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజారోగ్యవేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 'సెల్ఫ్ ఫైనాన్స్' పేరుతో సీట్ల అమ్మకాలకు ప్రతిపాదించిన జిఒ నెంబరు 108ను రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రజారోగ్య వేదిక జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి రమణయ్య , పలు విద్యార్థి సంఘాల నాయకులు, రాజకీయపార్టీల నాయకులు, ప్రజా సంఘాల పాల్గొన్నారు. ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జులై 19న 108 జిఒను తీసుకొచ్చిందన్నారు. ఐదు నూతన ప్రభుత్వ వైద్యకళాశాలలను ఏర్పాటు చేసేందుకు అను మతులు మంజూరు చేసిం దన్నారు. ఆ కళాశాలల్లో 50 శాతం సీట్లను ' సెల్ఫ్ ఫైనాన్స్' అమ్ముకొనేందుకు అవకాశం కల్పించడమే ఈ జిఒ పధాన సారాంశమన్నారు. కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు అమ్ముకున్నట్లు ప్రభుత్వ



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

వైద్యకళాశాలల్లో సీట్లు అమ్ముకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు ప్రయివేట్ కళాశాలల్లో ఏ క్యాటగిరి సీట్లు రిజర్వేషన్‌ను అనుసరించి భర్తీ చేస్తే, బి క్యాటగిరి సీట్లను కళాశాలల యాజమాన్యం అమ్ముకుంటుందని, సి క్యాటగిరి సీట్లను ఎన్‌ఆర్‌ఐ కోటా కింద అమ్ముకొనే కళాశాలల్లో సీట్లను భర్తీ చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. ఇదే విధంగా ప్రభుత్వ వైద్య కళాశాల్లో సీట్లను భర్తీ చేయాలని ప్రభుత్వం భావించడం చాలా దుర్మార్గమన్నారు. రానున్న సంవత్సరంలో మరో ఐదు వైద్య కళాశాలలు, మరో ఏడాది మరో ఏడు వైద్యకళాశాలలు ప్రభుత్వం ప్రారం భిస్తుందని, వీటన్నింటిల్లో ఈ జిఒను అమలు చేసేందుకు సైతం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలన్నింటినీ ప్రయివేటీకరణ చేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయడం ప్రమాదకరమన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీట్ల భర్తీ జరిగే సమయంలో సీ క్యాటగిరి సీట్లకు కోటి రూపాయలు కట్టి కొని, వైద్య విద్యనభ్యసించి బయటకు వచ్చిన వైద్యుడు నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు ఏ విధంగా అందించగలడని ప్రశ్నించారు. పునరాలోచించి ప్రభుత్వం తక్షణమే 107,108 జీవోలను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు బి.రాజారాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది నుండి అందుబాటులోకి రానున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సగం సీట్లను ప్రభుత్వం అమ్ముకోవడానికి అనుకూలంగా జీవో 107 ,108లను తెచ్చి అమలు చేయడం బాధ్యతా రాహిత్యమన్నారు. అనంతరం ప్రజారోగ్య వేదిక జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యను అందించడానికి అమ్మఒడి కార్యక్రమాన్ని పెట్టిన ప్రభుత్వం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పోటీ పరీక్షల్లో నెగ్గి సీటు సంపాదించు కున్న పేద విద్యార్థుల సీట్లను అమ్ముకొని సొమ్ము చేసుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రభుత్వాన్ని విమర్శించారు. పేరెంట్ అసోసి యేషన్, పెన్షనర్స్ అసోసియేషన్, ఎస్ఎఫ్ఐ, సిఐటియు కుల వివక్ష పోరాట సమితి, ఎస్ యు ఐ, తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్, పూలే టీచర్స్ ఫెడరేషన్, ప్రజా పర్యవేక్షణ కమిటీ, సిపిఎం, టిడిపి మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసి యేషన్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ బిందు మీనన్‌కు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్ న్యూరాలజీ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ బిందుమీనన్ ప్రతిష్టాత్మక అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ' నుంచి 'పాలటుచి అడ్వకసీ లీడర్ షిప్ ఫోరమ్' పురస్కారం అందుకున్నారు. ఆదివారం అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారానికి 30 మంది ఎంపిక య్యారని, అంతర్జాతీయ స్థాయిలో ఇద్దరికి ఈ పురస్కారం అం దుకున్నారని, ఇద్దరిలో తాను ఒకరని చెప్పడానికి ఎంతో ఆన ందంగా ఉందన్నారు. ఈ లీడర్ షిప్ ఫోరమ్‌కు భారత్ నుంచి ఇప్పటి వరకు కేవలం 8 మంది న్యూరాలజిస్టులు మాత్రమే ఎంపికయ్యారన్నారు. న్యూరాలజీలో న్యాయ వాదానికి న్యూరాలజిస్టులకు రోగుల కోసం ఈ నాయకత్వ ఫోరం ఆగస్టు 3 నుండి 7 వరకు




కాలిఫోర్ని యాలోని శాన్ డియాగోలో ప్రాంతంలో నిర్వహిం చారన్నారు. రోగుల సంరక్షణ కోసం తాను చేస్తున్న సేవలు, ఫౌండేషన్ నుండి అనేక వినూత్న ప్రాజెక్టులను పరిశీలించిన ఈ నాయకత్వ ఫోరం అవార్డునకు ఎంపిక చేసిందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మక పురస్కారం అందు కోవడంతో తనకు బాధ్యత మరింత పెరిగిందని, న్యూరో సమస్యలతో బాధపడే వారికి వైద్యసేవలం దించడం తన ప్రధాన కర్తవ్యంగా భావిస్తానని డాక్టర్ బిందుమీనన్ తెలిపారు.

త్వరలో సమస్యలకు పరిష్కారం :టిడిపి

ప్రజాశక్తి- వెంకటాచలం : ఆరు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అనంతరం ప్రజల సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అనికేపల్లి పంచాయతీ లోని రామాపురంలో రచ్చబండ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సంద ర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి ఏమైనా స్వాతి ముత్యమా.. కమల్ హాసనా ? విమర్శించారు. కనుపూరు చెరువులో గ్రావెల్ తోలుకుంటే చూస్తూ వూరుకుంటారా అని ప్రశ్నించారు. ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత వైసిపికే దక్కిందని ఎద్దేవా చేశారు. వలంటీర్లు వైసిపి కార్యకర్తల్లా పనిచేస్తున్నారన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, టిడిపి నాయకులు శ్రీనివాస నాయుడు. కోదండ నాయుడు బ్రహ్మయ్య ఉన్నారు.

కేశవరావుకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జిగా చక్కా వెంకట కేశవరావు నియమి తులయ్యారు. ఆదివారం కొవ్వూరులో జరిగిన వామ్ ఏపి కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, గ్లోబల్ చైర్మన్ టిజి వెంకటేష్, గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామ కష్ణ, ఎపి అధ్యక్షులు కోనా శ్రీను పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘాల్లో చురుకుగా పాల్గొనే వ్యక్తి కి అరుదైన గౌరవం లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలుగు రాష్ట్రాల చీఫ్ అడ్వైజర్ దేవకి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వెంకట కేశవరావు వెంకటేశ్వర్లకు, టిజికి, టంగుటూరి రామకష్ణ కు, కోనా శ్రీనుకు ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా అంకమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులోని మిట్టపాలెంలో అంకమ్మ తల్లి దేవాలయంలో తిరునాళ్ల సందర్భంగా విద్యుత్ దీపాలతో శోభాయమానంగా మారింది. స్థానిక ఒడి రాజుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. సముద్రస్నానాల అనంతరం తిరునాళ్ల వేడుకలతో సందడి నెలకొంది. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అంకమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వర్ణకారుడు మృతికి సంతాపం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరుకి చెందిన స్వర్ణకారుడు బోల్లోజుల చిన్న నారా యణ స్వర్ణ కారుడు (36) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందాడు. చిన్న నారాయణ మృతిపట్ల విశ్వబ్రాహ్మణ నాయకులు పడకండ్ల ప్రసాద్, లంకెనపల్లి బ్రహ్మంచారి మునగంటి శ్రీను,బోల్లోజుల శ్రీను, అరటి పాముల రమేష్, ఎ మహేష్ సంతాపం తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి దేవస్థానం పునర్‌నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సెప్టెంబర్ 7న అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట జరగనుది. ఈ నేపథ్యంలో శ్రీని వాస బాయిల్డ్ రైస్ మిల్ తెట్టు గ్రామం మేనేజింగ్ పార్ట్‌నర్స్ కొడాలి కోటేశ్వరరావు, ముత్తినేని వెంకటేశ్వర్లు ,గొర్రెపాటి సాంబయ్య, కొడాలి శ్రీధర్. రూ 3,79,999-99 పైసలు విరాళంగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం అందజేశారు. కందుకూరు హోటల్ అసోసియేషన్ వారు. రూ 2,49, 275 అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ధన్యవాదాలు తెలిపారు.

మార్కెట్లోకి 'టయోటా రుమియన్'

ప్రజాశక్తి-నెల్లూరు : విద్య టెయెటా కిర్లోస్కర్ మోటార్ కంపెనీ నుండి నూతన వాహనం రుమి యన్ మార్కెట్లోకి విడుదలైంది. ఈ సందర్భంగా ఆదివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో టెయెటా కంపెనీ ఉపాధ్యక్షులు అతుల్‌సూద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశీయ విపణిలోకి తాము సరికొత్త బహుళ వినియోగ వాహనం (ఎంపివి)ని తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే ఈ సెగ్ మెంట్లో 30శాతానికి పైగా వాటా ఉందన్నారు. ఈ నూతన రుమియన్ వాహనం 7 సీట్ల సామర్థ్యంతో 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 5 స్పీడ్ మ్యానువల్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్తో అందుబాటులో ఉంటుందన్నారు. తమ ఇతర వాహనాల మాదిరిగానే రుమియన్ ను ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.

రైతులకు ప్రముఖ ప్రాధాన్యత..!

రూ 10 కోట్లతో గిడ్డంగులు ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రైతాంగానికి అన్ని అవసరాలు తీరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలబడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలం, జట్ల కొండూరు గ్రామంలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించిన 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వేర్ హౌసింగ్ గోడౌన్‌ను మంత్రి గోవర్ధన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. మంత్రి గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్షా 34 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్‌లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు పంట చేతికి వచ్చినప్పుడు రైతులు దళారుల బారిన పడకుండా అన్ని రకాల పంట ఉత్పత్తులను నిల్వచేసుకుని మంచి ధర వచ్చినప్పుడు ఉత్పత్తుల అమ్ముకునే విధంగా వేర్ హౌసింగ్ గోడౌన్లను ఇంకా విస్తరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి సచివాలయం పరిధిలో 500 నుంచి 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మల్టీ పర్పస్ గోడౌన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. మొదటి దశ గోడౌన్ల నిర్మాణం జరుగుతుందన్నారు. అవి పూర్తి కాగానే రెండో దశ ప్రారంభిస్తామన్నారు. అన్ని రకాల పంట ఉత్పత్తులు నిల్వ ఉంచుకునే వీలుగా వేర్ హౌసింగ్ గిడ్డంగులు ,పిఎసిఎస్‌లను ఆర్‌బికెలకు అనుసంధానం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఆర్‌బికెలు బ్యాంకింగ్ వ్యవస్థలుగా పని చేస్తాయన్నారు. రాష్ట్రం లో ఎప్పుడూ లేని విధంగా అగ్రి ఫండ్ తీసు కొచ్చామన్నారు. తమ ప్రభుత్వంలో ఒక్క రైతు కూడా గిట్టుబాటు ధర లేదని ఫిర్యాదు చేయలేదన్నారు.టమాటాల ధర పెరిగి వినియోగదారులకు ఇబ్బంది కలిగినప్పుడు ప్రభుత్వం కొనుగోలు చేసి వినియోగదారులకు తక్కువ ధరకు అందించిందన్నారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కంఠనాథరెడ్డి ,రీజినల్ మేనేజర్ రామయ్య ,ఇ ఇ సురేంద్ర, డి ఇ ఆనంద్ రెడ్డి ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



గోదాము ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం చూపాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర ప్రజలు వాంతులు, విరేచనాలతో సతమౌతు న్నారని, కార్పొరేషన్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం నగర నియోజకవర్గంలో 8వ రోజు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరు యాత్ర నిర్వహిం చారు. ఈ యాత్ర కోటమిట్ట, మన్సూర్ నగర్, ఖుద్దుస్ నగర్ ప్రాంతాలలో సిపిఎం శ్రేణులు నిర్వహిం చాయి. ఈ ప్రజా పోరుయాత్ర కోటమిట్ట షాదీ మంజిల్ సెంటర్ నుండి ప్రారంభమై ఖుద్దూస్ నగర్, మన్సూర్ నగర్, కోనేటి మిట్ట,కొండదిబ్బ, కోటమిట్ట, జెండా వీధి తదితర ప్రాంతాలలో సాగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో వాంతులు, విరేచనాలతో వందలాది మంది వైద్యశాలలకు పరుగులు తీస్తున్నార న్నారు. కోనేటి మిట్ట ప్రాంతంలో ఒక మహిళ వాంతులు విరేచనాల కారణంగా మృతిచెం దిందన్నారు. అనేకమంది ఆసుపత్రులల్లో చికిత్సలు తీసుకుంటున్నారన్నారు. ఇదే పరిస్థితి నెల్లూరు సిటీ నియోజకవర్గంలో రాజీవ్ గాంధీ కాలనీ,కుసుమ హరిజన వాడ,రామ్ నగర్, ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాం తాలలో ప్రజలు పాద యాత్ర దష్టికి తీసు కొచ్చారన్నారు. కార్పోరేషన్ అధికారులు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన డయేరియా నివారణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుధ్యం, డ్రెయినేజీ సమస్య తవ్రంగా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, షేక్ హుమాయన్, పి. వేణు, స్థానిక శాఖ కార్యదర్శి షేక్ ఫయాజ్, స్థానిక నాయకులు గఫార్, ఫయాజ్, విజయమ్మ, రెహనుమా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న సిపిఎం నాయకులు

సౌత్ మోపూరులో 'మహాశక్తి'

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరులో ఆదివారం మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ.పాల్గొన్నారు. తాను ఏ కార్యక్రమం చేపట్టినా మహిళల ఆశీస్సులు తీసుకొని, ఆ కార్యక్రమాన్ని పారంభించటం నాకు అలవాటు అని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కష్టకాలంలో నాకు అండగా ఇంత పెద్దఎత్తున విచ్చేసిన నా తల్లి వయసు ఉండే మహిళలకు పాదాభివందనం చేస్తూ, నా అక్క, చెల్లెలు వయసు ఉండే మహిళలకు చేతులు జోడించి నమస్కరిస్తున్నానన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితే అభివద్ధి, సంక్షేమం రెండు జరుగుతాయన్నారు. గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నానన్నారు. పార్టీలకు అతీతంగా సౌత్ మోపూరు ప్రజలు నన్ను ఆదరించారన్నారు. కార్యక్రమంలో సౌత్ మోపూర్ ఎంపిటిసి రాపూర్ చెంచమ్మ, పముజుల ప్రదీప్, రాపూర్ శేఖర్,అన్నం సుధాకర్ గౌడ్ ,అన్నం. సుబ్బారావు, మన్నవరపు శివయ్య, మన్నవరపు నరసయ్య, పముజుల సతీష్,తుళ్లూరు రామయ్య, తిప్పన కామాక్షయ్య, పముజుల మల్లికార్జున్, మన్నవరపు భాస్కర్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని చెన్నయ్ హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన కనిపించిందని సిఎండి ఎస్‌వి రమేష్ తెలిపారు. ఆదివారం మినాక్షి దంత కళాశాల, వైద్యశాల సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో గ్రహణం మొర్రి, గ్రహణం శూల తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యపరీక్షలు నిర్వహించుకొన్న వారిలో కొంత మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించుకోవాలని, ఉచితంగా నిర్వహి స్తామని వైద్యులు ప్రకటించారు. సుమారుగా 70 మంది రోగులు పాల్గొని వైద్యుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. డాక్టర్ జయంతి, డాక్టర్ శ్వేతా, ఎలుమలై, విఘ్నేష్‌లు పాల్గొని రోగులకు వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేసిన చెన్నయ్ హాస్పిటల్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్ సిబ్బందికి మీనాక్షి వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ మణికనదన్ అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

రూ 1200 కోట్లు నష్టం చేశారు...!

-సాగునీటిని ఏం చేశారో చెప్పండి..
-టిడిపి నేత 'సోమిరెడ్డి'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రూ 1200 కోట్ల విలువైన వరి ఉత్పత్తులు నష్టపోయారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎబి తీర్మానం ప్రకారం 2.85 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని తీర్మానించారని, ప్రభుత్వంపై నమ్మకం లేక పోవడంతో సోమశిల పరిధిలో లక్ష ఎకరాలు మాత్రమే రైతులు సాగుచేశారన్నారు. ఇందుకోసం కేవలం 11 టిఎంసిలు నీరు సరిపోతుందని, ఇరిగేష్ అధికారులు, చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం తీరుతో 35 టిఎంసిలు ఉపయోగించారన్నారు. మిగిలిన 24 టిఎంసిలు ఎలా పోయాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నీరు సక్రమంగా ఉపయోగించి ఉంటే 2.40 లక్షలు సాగుచేసేవారన్నారు. ఇదే జరిగి ఉంటే 7.27 లక్షల పుట్లు ఉత్పత్తి వచ్చేవన్నారు. ఇది జరిగి ఉంటే రూ 1200 కోట్లు రైతులకు వచ్చేవన్నారు. సోమశిల పరిధిలో 8 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారన్నారు. ఐఎబి సమావేశం నాటికి సోమశిలలో 50.9 టిఎంసిలు నీరు నిల్వ ఉందన్నారు. అందులో 35 టిఎంసిలు వినియోగించి కేవలం లక్ష ఎకరాలు మాత్రమే సాగుచేశారన్నారు. తాము అధికారంలో ఉన్నపుడు సాగునీటి ఉపయోగించి పంట పండించామన్నారు. జిల్లాలోని 220 మంది లస్కర్లకు 17 నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా చేశారన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటాదంటే నమ్మే పరిస్థితి లేదన్నారు. జిల్లాలో వివిధ రకాల స్కీముల కింద రూ 791 కోట్లు ఖర్చుపెట్టారని, దానిలో వైసిపి నేతల పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సోమశిల నీరు వృథా కావడం వెనుక ఏం జరిగిందో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో టిడిపి నేత బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు.

రూప్‌కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని జగనన్న భవన్ లో డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని జగనన్న భవన్‌లో రూప్‌కుమార్ యాదవ్ వర్గీయులు తమ అభిమాన నాయకుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ములస్థానేశ్వర దేవస్థానం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, కార్పొరేటర్ ఎస్ఆర్ . ఇంతియాజ్ , మైనారిటీ నాయకులు ఏ పి స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్‌డి మునవర్ , ఎస్‌కె హాజీ, ఎస్ఆర్ ఇలియజ్ , మెదర మెట్ల సునీల్ కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న రావుల వెంకయ్య

భూ సేకరణలో రైతులకు అన్యాయం చేయొద్దు

ప్రజాశక్తి-కందుకూరు : శింగరాయకొండ నుంచి మాలకొండ వరకు జరుగుతున్న జాతీయ రహదారి భూసేకరణలో 2013 భూ సేకరణ చట్టం నిబంధనలు విస్మరించి రైతులకు అన్యాయం చేస్తే రైతుల పక్షాన ఉద్యమిస్తామని రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య పేర్కొన్నారు. మండలంలో జాతీయ రహదారి నిర్మాణంలో భూ ములు కోల్పోయిన రైతులు ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రైతుల నుండి సమీకరిస్తున్న భూములకు ఎంత పరిహారం ఇస్తున్నారో కూడా చెప్పకుండా పది సంవత్సరాల నాటి భూముల విలువను పరిగణలోకి ఎలా తీసు కుంటారని ఆయన ప్రశ్నించారు. రైతులను బెదిరించే పద్ధతిలో భూములు సేకరిం చటం చట్ట విరుద్ధమన్నారు. ఇప్పటికైనా రైతుల డిమాండ్ పరిగణలోకి తీసుకొని తగు పరిహారం ఇవ్వాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, రైతులు మల్లికార్జున రావు, ప్రసాద్ ఉన్నారు.

'జాబ్‌బాక్స్' పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-ఉదయగిరి : ఐడియా యూత్ మూవ్‌మెంట్ ఉదయగిరి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కార్యాలయంలో జాబ్‌బాక్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా మండల అధ్యక్షులు షేక్ ఇందాదుల్లా, షేక్ అబ్దుల్ మునాఫ్ మాట్లాడుతూ యువకుల్లో నిరుద్యోగ సమస్యను తొలగించడమే లక్ష్యంగా ఐడియా జాబ్‌బాక్స్ పని చేస్తుందన్నారు. యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, వృత్తిపరమైన స్కిల్ మూమెంట్ సంబంధించిన సమాచారం అందించి సరైన మార్గంలో నడిపేలా చేయడమే సంస్థ ధ్యేయమన్నారు. ఉద్యోగ సమాచారాన్ని సైతం తెలియచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐడియా ఇమాత్ ఇస్లామీ హింద్ బాధ్యులు సాజిద్, ఇమ్రాన్, ఇస్మాయిల్, సిద్దిల్, నస్రుల్లా, రఫీ, మజిద్ తదితరులున్నారు.

విఆర్ఎ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చెన్నయ్య



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలానికి చెందిన యాదాల బాలచెన్నయ్యను ఆదివారం నెల్లూరు జిల్లా విఆర్‌ఎల ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లో భాగమైన ఈ విఆర్‌ఎల ఐక్య సంఘం అధ్యక్షుడిగా తన బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మర్రి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి టి.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రమణారెడ్డితో పాటు హరీష్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్‌కు సంబంధించి సతీష్ రెడ్డి, తదితరులున్నారు.

15న స్త్రీమూర్తులతో జెండా వందనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి.వి.శ్రీనివాస్ పిలుపుమేరకు మేరకు ఏపి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశానుసారం ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ అఖిలభారత యువజన కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్త్రీ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో నిర్వహించాలని ఆదేశించారు. కావున ప్రతి అసెంబ్లీ అధ్యక్షులు ఈ కార్యక్రమాన్ని కనీసం 30 నుండి 50 మంది 18 సంవత్సరాలు పైబడిన స్త్రీలతో ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్త్రీమూర్తులతో జెండా వందన కార్యక్రమాన్ని జరిపించాల్సిందిగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వస్తం నాగరాజు తెలిపారు.

రూ.50 వేలు ఆర్థికసాయం



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గండిపాళెం గ్రామానికి చెందిన కుంకు చిన్నక్క మనవరాలు అన్నమనేని అనూష అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి వైద్యశాలలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో పలువురు విషయాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు, జీవితకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం తనవంతు రూ.50 వేల నగదును ఆదివారం తన ట్రస్టు సభ్యులతో కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో మరికొంత సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బి వెంకటేశ్వర్లు, గఫూర్, జి.మహేష్ పాల్గొన్నారు.

వంశీమోహన్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-కావలి : కావలి పివికెఆర్ విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న బొంతు వంశీమోహన్ (డిపార్ట్‌మెంట్ డైరెక్టర్) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సబ్జెక్టులో డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాయలసీమ యూనివర్సిటీలో పి.హెచ్.డి. కోర్సులో రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ వి.విజయకుమార్ గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. ఆయన సహాయంతో 'నోవెల్ మెథడ్స్ ఫర్ రికగ్నిషన్ యూసింగ్ టెక్స్‌టర్ స్టాటిస్టికల్ అండ్ స్ట్రక్చరల్ ఫీచర్స్' అనే అంశంపై పరిశోధన చేసి, పి.హెచ్.డి. పట్టాను పొందినట్లు తెలిపారు. వంశీమోహన్ పి.హెచ్.డి. పట్టాను పొందిన సందర్భంగా విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, మరియు అకాడమిక్ డైరెక్టర్ ప్రత్యుష్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఘనంగా అభినందించారు.

టిఎన్‌టియుసి కమిటీలను బలోపేతం చేయాలి


ప్రజాశక్తి-కావలి : నియోజకవర్గ, మండల స్థాయిలో టిఎన్‌టియుసి కమిటీలను బలోపేతం చేయాలని నియోజకవర్గ అధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిఎన్‌టియుసి విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపునకు దోహదపడాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను కార్మికులకు వివరించాలని, తెలుగు దేశం ప్రభుత్వం వస్తే కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని వివరించారు. కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అయిన మాలేపాటి సుబ్బానాయుడు గెలుపునకు కృషి చేయాలని నిర్ణయించారు. నియోజకవర్గ అధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండ్ల తిరుపతి, నియోజకవర్గ అధికార ప్రతినిధి షేక్ కరీముల్లా, కార్యదర్శి ఎస్.కె.ఇమ్రాన్, పట్టణ అధ్యక్షులు శంతి కుమార్, కావలి మండల అధ్యక్షులు కొరా పోటయ్య, ప్రధాన కార్యదర్శి జంపాని రమేష్, ఫోన్ కన్వరెన్స్‌లో అల్లూరు మండల అధ్యక్షులు వెంకయ్య, దగదర్తి మండల అధ్యక్షులు కిరణ్ పాల్గొన్నారు.

39వ వార్డులో 'మహాశక్తి'



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 39వ వార్డులో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం మహిళలు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ వాళ్లకు మహాశక్తి స్కీమ్స్‌పై ఆకిటిన్స్ ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వారికి రక్షణ, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాశక్తి మహిళలకు చంద్రబాబు అధికారంలోకి రావాలని ఆశీర్వదించాలని పసుపు దారాలను తోటి మహిళలు అందించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మహాశక్తి మహిళా నేతలు కొల్లూరు అశ్విని, గోగ్ అమర్ బృత్తి, రాపూరి రాధమ్మ, షేక్ జాహిరా బేగం, 39వ వార్డు ఇన్‌ఛార్జి ప్రయమూరి మల్లికార్జున, వార్డు అధ్యక్షులు తోట కల్యాణ్, నాయకులు ఆకుల మల్లేశ్వరమ్మ, బాసి రాజేష్, రామిరెడ్డి కిషోర్, కనియంపాటి మనోజ్, ఉరకర నీన వయ్, సుజన, శేషమ్మ, మున్నీ,షాహినా,అనిత, శేషమ్మ, జాను, అనూష తదితరులున్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'



ప్రజాశక్తి-కావలి : కావలి 26వ వార్డులో ప్రజలు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఆది వారం 162వ రోజు ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందిం చిన సంక్షేమ పథకాల గురించి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. రామిరెడ్డిని, ఆయన సతీమణి ఆదిలక్ష్మిని ఘనంగా స్వాగతం పలికారు. వైసిపి నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆయన సతీమణి ప్రసూన, నాయకులు నగళ్ల శ్రీనివాస కిరణ్, కనుపర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : విశాఖపట్నంలో ఆగస్టు 15న జరగబోయే 6వ రాష్ట్ర స్థాయి పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2023 టోర్నమెంట్‌కు జిల్లా ఎంపికైన 13 మంది క్రీడాకారులను అభినందించి క్రీడాకారులకు మైపాడు గ్రామానికి చెందిన యువ రాజకీయ నేత దువ్వూరు కళ్యాణ్ కుమార్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. క్రీడాకా రులను సన్మానించారు. పారా స్పోర్ట్స్ జిల్లా సెక్రెటరి కె.యాదగిరి, క్రీడాకారులున్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : వాహనాలకు సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను ఆదివారం బోగోలు బజార్ సెంటర్‌లో బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు చలానా రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినా, త్రిబుల్ డ్రైవ్ చేసినా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని 08626-246233, 100 నెంబర్లకు అందించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

టిడిపిలో 500 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని కమ్మపాలెం గ్రామంలో నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో 500 కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఎల్ఏ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. విజయ్ శేఖర్ రెడ్డి, అమరేంద్ర రెడ్డి, కృష్ణచైతన్య, చక్కా మదన్, వీరేంద్ర చౌదరి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి,బుజ్జిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కమ్మపాలెం నాయకులు, కార్యకర్తలున్నారు.

ఆలయంలో 'గుడి-బడి'

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నెల్లూరు నగరానికి చెందిన ది ప్రణవ పీఠ శిష్య బృందం నిర్వాహకులు మాలేపాటి నరేశ్ దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, దమ్ముగుంట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుడి బడి అను కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దమ్ముగుంట వెంకటేశ్వర్లు, గుమ్మ రఘురామయ్య, గుంటూరు కామేశ్వరి పాల్గొన్నారు.

ముగిసిన లక్షిత అంత్యక్రియలు

ప్రజాశక్తి-కోవూరు

తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి అలిపిరి నడకదారిలో చిరుత దాడిలో మృతి చెందిన చిన్నారి లక్షిత (6) అంతిమయాత్ర స్వగ్రామమైన పోతిరెడ్డిపాలెంలో శోక సముద్రం నడుమ ఆదివారం జరిగింది. చిన్నారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఎంతోమంది ప్రజల అంతిమ యాత్రలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమ యాత్రను ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలవరం రెడ్డి దినేష్‌రెడ్డి, డిఎబి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు నలుబోలు సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి, జనసేన నాయకులు గుణకల్ కిషోర్, చిన్నారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. లక్షిత తల్లిదండ్రులు దినేష్ శశికళ తమ బిడ్డను చివరిసారిగా చూసుకొని కన్నీరు మున్నీరయ్యారు. అంతిమయాత్రలో వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.



అంత్యక్రియల్లో పాల్గొన్న మూలం రమేష్

ఎంఎల్ఎ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-కోవూరు

కుటుంబసమేతంగా తిరుమలకు కాలినడకతో వెళ్తుతుండగా మార్గం మధ్యలో చిరుత దాడికి చిన్నారి మృతి దురదృష్టం కావడంతో, ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తల్లిదండ్రులపై అనుమానం ఉందని వారిని సమగ్రంగా విచారణ చేపట్టాలనే మాటలు మీడియాకు చెప్పడంపై బాధితులు తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పోతిరెడ్డిపాలెం గ్రామంలో మీడియాతో మాట్లాడారు. బిడ్డను ఎవరు అయినా చంపుకొంటారా అని రమేష్ అన్నారు. డబ్బులు ఇస్తే ప్రాణం తిరిగి వస్తుందా అని కూడా అన్నారు. ఇలాంటి ఘటనలో పసి బిడ్డ ప్రాణాలు కోల్పోయిన తల్లి తండ్రులు శోక సంద్రంలో మునిగి ఉన్నారని తెలిపారు. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పి ఈ కుటుంబంను ఆదుకోవాలన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో 'ప్రజాపోరుయాత్ర'

ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతున్న నెల్లూరు రూరల్ కార్యదర్శి ఆలూరు తిరుపాల్

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ప్రజాపోరు యాత్రను 2వ రోజు ఆదివారం నెల్లూరు రూరల్ మండలంలోని గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాత వెల్లంటి, కందమూరు, సౌత్ మోపూరు గ్రామాలలో నిర్వహించారు. ఈ ప్రజాపోరు యాత్రలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు జి.లక్ష్మీపతి, సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలంలోని మౌలిక సమస్యలను పరిష్కరించడం లేదని నెల్లూరు-తాటిపర్తి రోడ్డు ప్రమాదకరంగా మారిన పొట్టేపాలెం, ములు మూడి కలుజులు వెంటనే నిర్మించాల న్నారు. తాటిపర్తి రోడ్డు నుంచి కందమూరు వరకు తారు రోడ్డు, పాత వెల్లంటి ఎస్‌సి కాలనీ వరకు, గొల్లకందుకూరు, సజ్జా పురం రోడ్లు పూర్తిగా దెబ్బతిని ఉన్నాయని తెలిపారు. సత్వరమే వీటిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ములు మూడి నుంచి కంద మూరు వరకు సిమెంట్ రోడ్డు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి ఎంవి రమణ, సిపిఎం మండల కమిటీ ముత్యాల నాగయ్య, జాన లక్ష్మీ ప్రసాదు, శ్రీపతి వెంకయ్య, అచ్చి అనంతయ్య, ఎస్.కె. అమీర్ బాషా, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, గుంటి నాగ రాజు, పాదర్తి మస్తానయ్య, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మధు, మానికల చెంచు రామయ్య, పేరత్తూరు నాగరాజు, ఒలిపి ప్రసాద్, చెరుకూరు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ నేత 'గద్దర్'

ప్రజాశక్తి-బిట్రగుంట



ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ప్రజా ఉద్యమ నేత గద్దర్ అని దళిత సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి పేర్కొన్నారు. ప్రజా గద్దర్ మృతికి సంతాపంగా ఆదివారం బోగోలు బజాజ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ ప్రజా గాయకుడు, ప్రజాకవి విప్లవ రచయిత గద్దర్ అని, ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్ పీపుల్స్ వార్, అనంతరం మావోయిస్టు, తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్ల మంది ప్రజలను ఉత్తేజపరిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవాదళ్ బత్తుల రవిచంద్ర, దుగ్గిరాల వీరంబట్ల, మిట్ట అశోక్, దుగ్గిరాల రవి, రమణయ్య, బాషా, ఆటో యూనియన్ నాయకులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆమంచి వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి-కావలి

కమ్మ సామాజిక వర్గంపై చీరాలలో ఆమంచి కృష్ణమోహన్ చేసిన వ్యాఖ్యలను స్థానిక వెంగళరావు నగర్‌లోని కమ్మవారి సేవాసమితి భవనంలో ఆదివారం సమితి అధ్యక్షులు మాకినేని మాల్యాద్రి నాయుడు అధ్యక్షతన పలువురు ఖండించారు. రాష్ట్ర అభివృద్ధిలో తమ సామాజిక వర్గం పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రంలో ఉండే కమ్మ సంఘాలు సమాజం మెచ్చే విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అలాంటి సామాజికవర్గాన్ని కించ పరచే విధంగా చీరాల మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్ 11న రాజకీయ లబ్ధి కోసం తమ కులాన్ని దూషించడం సిగ్గు చేటన్నారు. తమకు ఎంతో బాధ కలిగించిందన్నారు. స్థానికంగా ఉన్న రాజకీయ విభేదాలను అడ్డు పెట్టుకుని దాని ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి కులాన్ని కించపరచడం సరికాదన్నారు. తమను వారి రాజకీయాల్లోకి లాగొద్దని, ఇలాంటివి పునరావృతం అయితే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలా మాట్లాడడం అయన సంస్కారానికి, సంస్కృతికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి కె.రమేష్, ఉపాధ్యక్షులు డి.వి.రమణయ్య, బి.మాల్యాద్రి నాయుడు, బి.శ్రీహరినాయుడు, చల్లా వెంకటేశ్వర్లు, వర్ధినేని భాస్కర్, పచ్చవకొండప నాయుడు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం నాగులవరం వాసులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్ ఆదరణ కేంద్రానికి, రూ.15వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు కాంద్ర యువనేస్తం సభ్యులు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక కార్యదర్శి బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ సతీష్ నాయుడు ఇలాంటి అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయడం ప్రశంసనీయమన్నారు. రెండు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేయడం సామాన్యమైన విసయంకాదని సతీష్ నాయుడు లాంటి వారు సమాజానికి అవసరమన్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, ప్రతినెలా 1వ తేదీ తాము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్, బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్, కొమరగిరి సురేష్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామం ద్వారకా నగర్‌లో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం సాయిబాబా మందిరం వ్యవస్థాపకులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ సైనికులపై బాధ్యత ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాజీ సైనికులను సన్మానించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు

దేశ భద్రత కోసం అవిశ్రాంతగా పోరు సాగించిన మాజీ సైనికులు, వారి కుటుంబాలకు చేయూత అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఓ.రమేష్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో క్రెడ్, ఆర్‌పి డిఎస్, హెడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా, నాభూమి - నా దేశంలో భాగంగా వీరులకు వందనంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి మాజీ సైనిక ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఓ.రమేష్ మాట్లాడుతూ సైనికులు ఈ దేశ దక్షిణపు చేసిన సేవ మరువలేనిదని వారి తీర్చుకోలేనిదని వివరించారు. సైనికులు మాజీ సైనికులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, ఇంటి నివేశిత స్థలాలు కేటాయింపు సైనికుల పిల్లల రిజర్వేషన్ అమలు సైనికుల సంక్షేమ పథకాలు తదితర సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని పోయి పరిష్కరిస్తానని సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు నా భూమి - నా దేశం కార్యక్రమం గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మాతృభూమి రక్షణలో సైనికులు చేస్తున్న సేవలు మరువలేనిదని వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. ఎస్.ఆర్.జె. డిగ్రీ కళాశాల పిడి సిరిమావిళ్ల వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఆయన మాట్లాడుతూ సైనికులు సేవలు అందరూ స్మరించుకోవాలని వారి రుణం తీర్చుకోలేదని వివరించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ ఎదుటి వ్యక్తి చనిపోతుంటే మనకు ఏమన్నా అవుతుందని మనం వెనక్కి తగ్గుతాం కానీ, సైనికుడు తన ప్రాణాల పణంగా పెట్టి దేశరక్షణ కోసం దేశప్రజల కోసం ప్రాణాలకు తెగించి రక్షిస్తారని తెలిపారు. కార్యక్రమంలో క్రెడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి, ఆర్‌పిడిఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సిద్ధం పెంచల నరసయ్య, హెడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఎమ్‌డి సాదిక్ హుస్సేన్, ఈసీ మెంబర్ రొట్టె వెంకటేశ్వర్లు, సైనిక సంక్షేమ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మెప్మాసిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి పురస్కారాలు



ప్రజాశక్తి-కావలి : కావలి జనతాపేట ఉత్తరంలో ఉన్న "బక్షు స్వగృహం" ఆవరణంలో వాయిస్ అఫ్ ముస్లిం మైనారిట వ్యవస్థాపక అధ్యక్షులు, మొఘల్ సలీం బేగ్ తండ్రి, అందరికి సుపరిచితులు, దివంగత బాంబే టైలర్స్ స్వర్గీయ బక్షు భాయ్ జ్ఞాపకార్థం ఆదివారం ఉత్తమ సేవా పురస్కరాల కార్యక్రమం మొఘల్ సలీం బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు హాజరయ్యారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనుబరిచిన కావలి పట్టణానికి చెందిన "డిగ్ జామ్" టైలర్స్ షేక్ రఫీని ఉత్తమ టైలర్స్ అవార్డుకు, కావలి పట్టణానికి చెందిన, ఉత్తమ క్రీడాకారిణి విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ కోటేశ్వరమ్మ, విశ్రాంత అధ్యాపకురాలు జమున, రాష్ట్రంలోనే కాక దేశ విదేశాల్లో క్రీడల్లో ఎన్నో అవార్డులు, బంగారు పతకాలు సాధించారు. వారిద్దరికీ పురస్కారాలు చేశారు. అలాగే వైద్య విభాగంలో, విశిష్ట సేవలు అందించిన, డాక్టర్ విజయ్ భాస్కర్,డాక్టర్ వినయ్ వినోద్ బాబు, డాక్టర్షోయబ్,లకు ,భక్షు భాయ్ పేరు మీదదుస్సాలువా, పుష్ప మాల, మెమెంటోలతో, ముఖ్య అతిథులు, డాక్టర్ ప్రభాకర్ నాయుడు, ఇతర అతిధుల ద్వారా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, ఖాదర్ బాషా, జవహర్ భారతి కాలేజీ కరెస్పాండంట్, వి.సుధాకర్ రెడ్డి, సర్దార్ కిర్మాని, బామా సుధాకర్ రెడ్డి, ఖలీల్ అహమ్మద్, జి.కళ్యాణి, కరీముల్లా, టంగుటూరు ప్రసాద్, జెడి ఫౌండేషన్ మాకినేని అరుణ, దస్తగిరి బాషా, సలీమ్, బంధు మిత్రులు హాజరై విజయవంతం చేశారు.

పంచాయతీల్లో అక్రమాలకు చెక్..

- ఇకపై అన్ని పన్నులూ డిజిటల్ విధానంలోనే
- 15 నుండే నగదు రహిత లావాదేవీలకు కేంద్రం నిర్ణయం

ప్రజాశక్తి-కావలి రూరల్

గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగానికి చెక్ పెట్టేందుకు పన్నులన్నీ డిజిటల్ విధానంలోనే చెల్లించేలా కేంద్రం నిర్ణయించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 15వ తేదీ నుండే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలను తప్పనిసరి చేసింది. గ్రామ పంచాయతీలకు ఆదాయం లభించే ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, భవన నిర్మాణాల అనుమతులు, దుకాణ సముదాయాల అద్దెలు, తదితర అన్ని రకాల పన్నులన్నీ డిజిటల్ విధానంలోనే చెల్లించేలా పంచాయతీ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యదర్శులందరూ భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖలలో పంచాయతీల పేరుతో ఖాతాలు తెరవాలని కేంద్రం నుండి ఇప్పటికే ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలోనే ఆగస్టు 10వ తేదీ నుంచి పంచాయతీ కార్యదర్శులు, మండల కోఆర్డినేటర్లకు నెల్లూరు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా నగదు చెల్లింపులు, పన్నుల పేరుతో పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని కొందరు కార్యదర్శులు దుర్వినియోగం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల పాలకవర్గం ఉన్న గ్రామ పంచాయతీలలో కొందరు కార్యదర్శులు స్థానిక అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై నిధుల వినియోగంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీనిని అరికట్టేందుకే కేంద్రం "పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టం" (పిఎఫ్ఎంఎస్) విధానాన్ని అమలులోకి తెచ్చింది. పంచాయతీలకు వచ్చే రోజు వారీ ఆదాయ లావాదేవీల వివరాలన్నీ పిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు నేరుగా చేరుతాయి. పంచాయతీల బ్యాంకు ఖాతాలను ఫోన్‌పే, గూగుల్‌పేలకు అనుసంధానం చేస్తారు. క్యూఆర్ కోడ్ ముద్రించిన యుపిన్ కాగితాలను పన్నులు వసూలు చేసే సిబ్బంది తమ వెంట తీసుకెళ్తారు. ఆ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లించే పన్నుల వివరాలు నేరుగా పంచాయతీ ఉన్నతాధికారులకు చేరి కార్యదర్శుల అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.



గ్రామ సచివాలయం

15వ తేదీ నుండే అమలులోకి..

డిఎల్‌పిఒ, రాధా మాధవీలత



జిల్లావ్యాప్తంగా 550 సచివాలయాల పరిధిలో 722 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 18 మండలాల పరిధిలో 312 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు కావలి రెవెన్యూ డివిజనల్ పంచాయతీ అధికారి కొల్లి రాధా మాధవీలత పేర్కొన్నారు. ఆర్థిక సంఘం నిధులతో పాటు సీనరేజీ, స్టాంపు డ్యూటీ, ఇతరత్రా ఫీజుల రూపంలో పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. ఈ క్రమంలో కొందరు కార్యదర్శులు పంచాయతీల ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. అన్ని రకాల పన్నులు వసూళ్లలోనూ వారు చేతివాటం ప్రదర్శించడంతోపాటు కొన్నిచోట్ల రాబడి, వ్యయానికి సంబంధించిన సరైన పత్రాలు కూడా చూపడం లేదు. ఆదాయాన్ని పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేయకుండా సొంత అవసరాలకు వినియోగించడమో, పాలకవర్గం ఆమోదం లేకుండా ఇతరత్రా పనులకు ఖర్చు చేయడమో లాంటి పనులు చేస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకే నగదు రహిత చెల్లింపులు అమలు చేయాలన్న కేంద్ర నిర్ణయంపై సానుకూల స్పందన వస్తున్నట్లు వివరించారు.

షూటింగ్‌బాల్ విజేతగా పల్నాడు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 6వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ జూనియర్ పోటీలలో బాలుర విభాగంలో పల్నాడు జిల్లా మొదటి స్థానం సాధించినట్లు పోటీల నిర్వహణ అధ్యక్షుడు మోర్ల భరత్. ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమతాటి వెంకటరమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విభాగంలో నెల్లూరు మొదటి స్థానం సాధించిందని తెలిపారు. ద్వితీయ స్థానంలో విజయ నగరం తృతీయ స్థానంలో, నెల్లూరు నిలువగా బాలికల విభాగంలో కృష్ణా జిల్లా ద్వితీయ స్థానంలో, తృతీయ స్థానంలో చిత్తూరు జిల్లా సరిపెట్టుకున్నట్లు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ అధికారి శ్రీధర్‌బాబు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ హాజరుకావాలన్నారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమవుతుం దని, మండలంలో పలు అభివృద్ధి విషయాలపై ఈ సమావేశం నిర్వహించనట్లు ఆయన తెలిపారు.

వ్యక్తి దారుణహత్య



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని తూర్పు వీధి రైస్‌మిల్లు డ్రైవర్ సత్యం (55) హత్యకు గురైన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గత 8 సంవత్సరాల క్రితం ఒంగోలు పట్టణం అరవపాలెంకు చెందిన దేవరింటి సత్యం ఆత్మకూరు పట్టణానికి వచ్చాడు. ఆత్మకూరు తూర్పు వీధిలో రైస్‌మిల్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి సత్యం ఆరు బయట నిద్రిస్తున్న క్రమంలో ఆయన అరుపులు, కేకలు, కుక్కల మొరగడం విని భార్య లక్ష్మి బయటకు వచ్చి చూడగా ఆయనను కత్తితో పొడిచి ఉండడంతో ఆమె స్థానికుల సహాయంతో భర్తను ఆత్మకూరు వైద్యశాలకు తరలించే క్రమంలో మృతి చెందారు. ఆయనకు 12, 9 వయసు గల ఇద్దరు మగ పిల్లలున్నారు. ఈ ఘటన స్థానిక సిఐ వేణు, ఎస్ఐలు ముత్యాలరావు, రాజేష్‌ను జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించారు. స్థానికులను ఆరాతీయగా భార్య ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైక్‌లు ఢీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఏర్పేడు జాతీయ రహదారిపై బ్రాహ్మణపల్లి ట్రోల్‌ప్లాజా సమీపంలో రెండు బైక్‌లు ఢీ కొన్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కృష్ణాపురం నుండి బ్రాహ్మణపల్లి వెళ్తున్న బైక్‌ను చాబోలు నుండి బ్రాహ్మణపల్లి మీదుగాకృష్ణాపురం వెళ్తున్న బైక్ ఢీ కొనగా ఒకరికి కాలు విరుగగా, మరోవ్యక్తికి తలకు బలమైన గాయం కాగా మహిళకు చేయి విరిగింది. సమీపంలో ఉన్నవారు 108 సిబ్బందికి సమాచారం అందించగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.